విజయపథం

వాస్తుశిల్పి డా॥ బి. యన్. రెడ్డి
పార్లమెంటు మాజీ సభ్యులు

మొదటి ముద్రణ - నవంబరు, 2000
వెల - రూ॥ 32

విర్గో పబ్లికేషన్స్
బి.యన్. రెడ్డి టవర్స్
బషీర్‌బాగ్, హైదరాబాదు - 29
Ph : 3225052, 3351209
Fax : 3225051

రచయిత అడ్రసు -
395, రోడ్డు నెం. 5,
బంజారాహిల్స్ ,
హైదరాబాదు - 34
Ph : 3351209

Printed at M/s Vecon Printers Pvt. Ltd.
Lallaguda - Secunderabad - 17.

ఎన్ని కష్టాలు వచ్చినా,

జీవితాన్ని సవాలుగా తీసుకుని,

అచంచల విశ్వాసంతో,

అకుంఠిత దీక్షతో,

అనుకున్నది సాధించి,

ముందుతరాల వారికి

మార్గదర్శకులుగా నిలిచే ఉత్తములకు,

నాయీ చిన్న పుస్తకం అంకితం.

ముందుమాట

జన్మించిన ప్రతి మానవుడు గ్రుడ్డి అయినా, కుంటి అయినా, డబ్బున్నా లేకపోయినా, వాడి బ్రతుకు వాడు బ్రతకాల్సిందే.

యీ విశాలప్రపంచంలో ఏ కొందరో సుఖసంతోషాలు అనుభవిస్తున్నా, కొందరు నిరుద్యోగంతో, కొందరు అనారోగ్యంతో, మరికొందరు పిల్లల భవిష్యత్తు బాగుపడలేదనే చింతతో-

ఇలా ఎందరో జీవితంలో కష్టనష్టాలకు గురై, మనోవేదనతో దిక్కుతోచని పరిస్థితులకు లోనై, మూగ బాధతో కాలం గడుపుతున్నారు. అలాంటి కష్ట సమయంలో ఒక మంచి స్నేహితుడు మనల ఓదార్చి, రెండు మంచి మాటలు చెప్పి, మనకు కాస్త అండగా నిలిస్తే మనం ఆ క్లిష్ట పరిస్థితుల నుండి బయటపడి మళ్ళీ మామూలు మనషులమై పోగలం.

అనుకోని ఇబ్బందులకు గురి అయినపుడు, మనకు కావల్సిన మంచి స్నేహితులు దొరకడం అంత సులభం కాదు. అలాంటప్పుడు, ఏదైనా ఒక మంచి పుస్తకం చదివితే మనకు కొంత ఊరట కల్గుతుంది.

నా జీవితంలో నేను కూడ ఎన్నో కష్టనష్టాలకు గురయ్యాను. అలాంటి సమయంలో వివేకానందుడు, పరమహంస మొదలగు మహాపురుషుల జీవిత విశేషాలు మరియు భగవద్గీత లాంటి మంచి గ్రంథాలు చదివి మనోనిబ్బరాన్ని పెంచుకొని, పరిస్థితులను అధిగమించి ముందుకు సాగాను

"జీవితాన్ని సవాలుగా తీసికొని
సమస్యలు పరిష్కరించుకో
ఆటగా మార్చి ఆడుకో
పాటగా మలచి పాడుకో" - అని ఓ కవి

చెప్పినట్లు మంచి పుస్తకాలలోని కొన్ని విషయాలను సేకరించి వాటికి నా జీవితానుభవాలను క్రోడీకరించి తయారు చేసినదే యీ చిన్న పుస్తకం. దీనిలో పొందుపరిచిన భాషితాలు మీకు తెలియనివికావు. అయినా వాటిని మనం అప్పుడప్పుడు నెమరు వేసుకుంటే మనం తెలిసి చేసే తప్పులు మానుకొని సరియైన దారిలో వెళ్లడానికి ఉత్సాహం కలిగి మార్గం సుగమమవుతుంది.

దీన్ని చదివి మీరు కూడ, ఆపదలు వచ్చినప్పుడు, మనోధైర్యం కోలుపోక ఆత్మవిశ్వాసంతో ఆ కష్టాలను ఎదుర్కొని, పరిస్థితులను జయించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

ఈ పుస్తకం అతి తక్కువ సమయంలో చక్కగా ముద్రించి యిచ్చిన **M/s.Vecon Printers, Mr. M. Ravindra Reddy** గార్కి మరియు అందమైన ముఖచిత్రం వేసిన **M/s. Live Wires Pvt. Ltd.**కు చెందిన **Mr. Satish K.** గార్కి నాకృతజ్ఞతలు.

ఇట్లు
డా॥ బి.యన్.రెడ్డి

నీ జీవితం ప్రకృతి ప్రసాదించిన వరం.
సంతోషంగా నిండు జీవితాన్ని అనుభవించు.

నీవు మాట్లాడినా, పని చేసినా,
నవ్వుతూ హుషారుగా చేయి.

ఆనందంగా జీవించడానికి ముఖ్యంగా
మనిషికి కావల్సింది - ఆత్మ సంతృప్తి.

ఎవరితో మాట్లాడినా కాస్త మర్యాదగా మాట్లాడు.
దాని కయ్యే ఖర్చు ఏమీ ఉండదు.

దిగులు అనేది నీ జీవిత గమనంలో వచ్చేదే కాని,
నీ పుట్టుకతో వచ్చింది కాదు.

ఏపని అయినా అవుతుందో లేదో అనే అనుమానంతో
ప్రారంభించకు. అయ్యే పని కూడా చెడిపోతుంది.

సత్సంకల్పం, ఆత్మవిశ్వాసం రెండూవుంటే
నీవు ఏదైనా సాధించగలవు.

నీవు సత్సంకల్పంతో ఒక పని చేసినపుడు
నీలో నిద్రాణమైవున్న శక్తి నీ సామర్థ్యాన్ని పెంచి
నీకు సత్ఫలితాలనిస్తుంది.

దైవకృప పుష్కలంగా వున్నదని,
స్వయం కృషి చేయనివాడిని
ఆ దేవుడు కూడా క్షమించడు.

మిత్రుణ్ణి అయినా, శత్రువునైనా
పదిమందిలో కించపరచకు.

శ్లేషలేని భాష అలవరుచుకో. ఇతరుల గురించి
చెడు మాట్లాడటం మానుకో.

ద్వేషం అనే జాడ్యం ద్వేషించే వాడిని కూడా కాల్చివేస్తుంది.

అదే పనిగా ఇతరుల తప్పులు పట్టడం
నీవు చేసే ఒక పెద్ద తప్పు అని తెలుసుకో.

అనంత విశ్వంలో నీ జీవిత యాత్ర చాలాచిన్నది.
చీకూ-చింత లేకుండా హాయిగా బ్రతకడం నేర్చుకో.

నీవు బ్రతుకు, ఎదుటివాడిని బ్రతుకనివ్వు
అనే సూత్రాన్ని పాటిస్తే అందరం బాగుపడతాం.

స్పష్టమైన ఆలోచనలతో, స్థిరమైన నిర్ణయాలతో
ఖచ్చితంగా వ్యవహరించు. నిన్ను విజయం వరిస్తుంది.

తక్కువగా మాట్లాడు. మితభాషికి విలువ యెక్కువ.

కల్లాకపటం లేకుండా మాట్లాడటం
ఎల్లకాలం పనికొస్తుంది.
అతి తెలివి ప్రదర్శిస్తే అయ్యే పనికూడా చెడిపోతుంది.

నీ వ్యక్తిత్వం పది మందిలో నీవు చెప్పే
నీతి సూత్రాలపై కాదు. నీవు చేసే
మంచి పనుల మీద ఆధారపడి వుంటుంది.

నీ శరీరానికి పౌష్టికాహార మిచ్చినట్లే, నీ మేధస్సుకూ్కడా
ఉత్సాహకరమైన మంచి ఆలోచనలనివ్వు.

నీ అంతరాత్మ నీకు సరియైన సంకేతాలనిస్తుంది.
వాటిని తెలుసుకొని మసలుకో.

అయినదానికి కానిదానికి ఆగ్రహం పనికిరాదు.

కోపం ఎక్కువైనపుడు క్రౌర్యంతో రక్తం వేడెక్కుతుంది.
మనోవికారం పెరిగి, సమతుల్యత దెబ్బతిని
నీ సామర్థ్యం తగ్గుతుంది.

నీ అంతర్దృష్టిని విశ్వసించు. నీ అంతరాత్మ చెప్పేది విను.

అడుగనిదే, అయిన వారికైనా ఉచిత సలహా లివ్వకు.

“అది అంత సులభం కాదు” అనే బదులు
“అది అంత కష్టం కాదు” అనుకుంటే విజయం నీదే.

అపజయము పొందటానికి కారణం నీలో శక్తి లేక కాదు. నీవు హృదయ పూర్వకంగా ఆపని చేయకపోవడమే.

డబ్బు అందరికీ అవసరమే కానీ సంపాదించిన
ప్రతివాడు సంతోషంగా లేడు.

అధికారం పైన, అర్థం పైన, మనకున్న మోజు
ఎన్నో సమస్యలకు మూలకారణం.

మనిషి ఆలోచనా సరళిని బట్టే
అతని జీవితం రూపుదిద్దుకుంటుంది.

మీరు అనేక సమస్యలతో సతమతమవుతున్నారా?
ప్రతి సమస్యకో పరిష్కారం వుందని తెలుసుకోండి.

మనసు కలత చెందినపుడు, నీ మేధస్సు సమర్థవంతంగా పనిచేయదు. నీ మనసు కాస్త కుదుట పడితే నీ సమస్యకు పరిష్కారం దానంతట అదే లభిస్తుంది.

నీ మనస్సునిండా ఎల్లప్పుడూ ఆహ్లాదకరమైన
ఆలోచనలు నింపుకో.

నీ మనస్సునిండా ఎల్లప్పుడూ ఆహ్లాదకరమైన
ఆలోచనలు నింపుకొమ్ము

నీ జీవితం కేవలం బాహ్య ప్రపంచ సంఘటనల వలనే కాదు. సదా నీలో వుండే ఆలోచనా సరళితో కూడా ప్రభావితమవుతుంది.

మనిషి చిన్ననాటినుండే మానసిక వత్తిడుల మధ్య
నలిగిపోయే పరిస్థితులకు దూరంగా వుండాలి.

తప్పుడు ఆలోచనలను వ్యర్థభావాలను
నీ తల నుండి తీసివేయి.

నీ మానసికావేదనను దూరం
చేసుకొనుటకు ప్రదర్శించే ఆవేశకావేషాలు
నీకు మేలు చేయవు.

మనలో అవిశ్రాంతంగా పెరుగుతున్న
మానసిక వత్తిడులకు తలొగ్గకుండా ప్రశాంతంగా
పనులు చేసుకోవడానికి అలవాటు పడాలి.

ఒక పని చేయడం కష్టమనుకుంటే కష్టమవుతుంది.
అది తేలిక అనుకుంటే నీలో ఉత్సాహం
పెల్లుబికి ఆ పని తేలికగా అవుతుంది.

చేయవలసిన పని వాయిదా వేస్తూ నీ సమయాన్ని వృథా చేసుకోకు. పని ప్రారంభించి చూడు, ఎలా పూర్తవుతుందో.

నీవు చేయాల్సిన పని సంతోషంగా చేస్తే తొందరగా
అవుతుంది, ప్రయాస వుండదు. కానీ ఇష్టం లేనట్లు
ప్రారంభిస్తే కష్టంగా పూర్తికావచ్చు.

త్వరపడి పని చేసినందున ఆపని అనుకున్నంత
వేగంగా కాదు కదా - దాని వలన, నీలో వత్తిడి పెరిగి
నీ సామర్థ్యం తగ్గుతుంది.

ప్రశాంతంగా ఉండటం అలవర్చుకొని,
క్రమబద్ధంగా నీ పనులు చేసుకో.

దేనికైనా తొందరపడి అదేపనిగా పెరుగెత్తకు
పెద్దగా సాధించేదేమి వుండదు తప్పులు చేయడం తప్ప.

నిశ్చితమైన అభిప్రాయాలు, దృఢమైన
ఆలోచనల ద్వారా, నీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకో.

మీరు పట్టుదలతో సరియైన పద్ధతులనాచరిస్తే విజయం సాధించగలరు. సుఖసంతోషాలు పొందగలరు.

మంచిపని చేసినవాడ్ని కాస్త మెచ్చుకుంటే
అతని శక్తి సామర్థ్యాలు ద్విగుణీకృతమై మరికొన్ని
మంచి పనులు చేయగలడు.

నీ మనస్సును భయభ్రాంతులకు దూరంగా వుంచు.
చెడు ఆలోచనలను దరిచేరనీకు.

నీ మనోఫలకము నుండి పనికి రాని
ఆలోచనలను తీసివేసి నీ మనసునిండా
ధైర్య సాహసములు నింపుకొమ్ము

మానవునిలో మహత్తరమైన శక్తి దాగివుంది.
ఆత్మవిశ్వాసంతో ఆ శక్తి సామర్థ్యాల నుపయోగించి
పనులు చేస్తే తప్పకుండా విజయం చేకూరుతుంది.

నీవు చేసే పనిపై నీ మనస్సు లగ్నం చేసినప్పుడు,
అద్భుతమైన ఫలితాలను సాధించగలవు.

ఏ పనికైనా శ్రద్ధ అవసరం
ఆదుర్దా అనవసరం.

"ఆరోగ్యమే మహాభాగ్యము" అన్నారు పెద్దలు
అనారోగ్యం వల్ల - ఆరోగ్యం, అర్థం రెండూ నష్టపోతాం.

మానసిక వత్తిడి వల్ల కలిగే నైరాశ్యం
దూరం కావడానికి, నీకు నచ్చిన పని
ఏదో ఒకటి చేస్తూనే వుండు.

ఏ వివాదం అయినా నీ పాత్రలేనిదే నిలువజాలదు.

నీవు సుఖంగా వుండాలంటే, నీ ప్రక్కవాళ్ళు
కూడా సుఖంగా వుండాలి అని కోరుకో.

కొందరు వారి మాటలతో, మరికొందరు
వారి చేష్టలతో కష్టాలు కొనుక్కుంటారు.

మన అశాంతికి మన పరిస్థితులు కొంత
కారణమైనా మన ఆలోచనా సరళి కూడా
కొంతవరకు కారణం అవుతుంది.

బాధలు లేని వాడికి సంతోషం
విలువ తెలియదు.

సంతోషం లేని శాంతి, శాంతి లేని
సంతోషం కన్నా, సుఖశాంతులు వుండే
సంపూర్ణానందం కావాలని కోరుకో.

సక్రమమార్గంలో నీవు వేసిన ఒక అడుగు
పది అడుగులు ముందుకు వేయిస్తే, వక్ర మార్గంలో
వేసిన అడుగు ఇరవై అడుగులు వెనక్కు వేయిస్తుంది.

వద్దన్న కొద్దీ - వత్తిడి పెరుగుతుంది.

ఒకసారి డబ్బు పోగొట్టుకున్నంత మాత్రాన
అన్నీ పోగొట్టు కొన్నట్లు కాదు. ఈనాడు నీదగ్గరున్న
ధనం నిన్న ఒకడిది. రేపు మరొకడిది కావచ్చు.

నీవు మారకు - నీప్రవర్తన మార్చుకో

నీవు మంచి మనిషిగా మారితే,
నీవెంట ఎంతో మంది మారవచ్చు

ఎదుటివాడిపై ప్రభావం చూపించేది
నీ మాటలు కావు, నీ చేతలు.

నీ తృప్తి కోసం - ఇతరుల నిబ్బంది పెట్టకు.

పరస్పర అవగాహన, మీ స్నేహాన్ని వృద్ధి చేస్తుంది.

"అనుమానం" ఒక పెద్ద జబ్బు. ఆ మహమ్మారి
నుండి నిన్ను నీవు కాపాడుకో.

అబద్ధాలు ఎప్పుడూ రాణించవు.
రాణించినా తాత్కాలికమే.

అయినదానికి - కానిదానికి
వాగ్వివాదం అనవసరం.

స్నేహితం చెయ్యడం తేలిక.
అది కాపాడుకోవడం చాలా కష్టం.

స్నేహితులనేవాళ్లు రావచ్చు పోవచ్చు - కాని స్నేహానుబంధం మాత్రం శాశ్వతం కావాలి.

దుష్టుణ్ని శిక్షించకుండా విడిచి పెట్టే
బలహీనత వున్న సమాజంలో న్యాయం జరుగదు.

"ఈర్ష్య" ఎల్లప్పుడూ చెడు చేస్తుంది. దానికి దూరంగా వుండటం అలవాటు చేసుకో.

జీవితాన్ని మరీ సీరియస్‌గా తీసికోకు
జరగవలసిన దాన్ని ఎలాగూ తప్పించలేము.

స్థిరంగా వుండు, నీ స్థిరత్వమే
నీకు సరియైన వ్యక్తిత్వాన్నిస్తుంది.

నీ జీవన స్థితిగతులు మాత్రమే నీ సమస్యలకు
కారణం కావు. నీ ఆలోచనలు కూడా
నీ సుఖదుఃఖాలకు కారణం.

ఒక చిరునవ్వు నీకు సంతోషాన్నిస్తుంది.
నీచుట్టు వున్న వారికి ఆనందాన్ని పంచిపెడ్తుంది.

ఏ చిన్న సమస్యనైనా అశ్రద్ధ చేస్తే
అదో జటిల సమస్యగా తయారుకావొచ్చు.

హృదయ పూర్వకంగా మాట్లాడే మాటలు,
కఠినాత్ములను కూడా కరిగించగలవు.

నీవొక మహత్తరమైన లక్ష్యంతో యీ ప్రపంచంలోకి వచ్చావు
కాలం వృథా చేయకుండా ఆ లక్ష్యాన్ని సాధించు.

సగం కడుపుకు తినడం, రెండు రెట్లు నీరు త్రాగడం
నాల్గు రెట్లు నవ్వడం, కంటినిండా నిద్రపోవడం -
ఇవి పాటిస్తే నీ ఆరోగ్యానికి ఢోకాలేదు.

నీ ఆలోచనలకు క్రమశిక్షణ అనేది వుంటే
నీ మెదడు అద్భుతమైన యంత్రంలా పని చేస్తుంది.

ఇతరులతో మాట్లాడేటప్పుడు మొండివాదనకు స్వస్తి చెప్పి
ఎదుటివాడు చెప్పేది కూడ వినే అలవాటు చేసుకో.

జీవితంలో తగిలే దెబ్బలు, కష్టనష్టాలు
నిన్నెంత నిర్వీర్యం చేసినా, ధైర్యంతో నీకాళ్లపై
నీవు నిలబడాలి.

ఆత్మవిశ్వాసం లేకపోవడం, మనస్సును హద్దులో పెట్టుకోక
పోవడమనేది మనలోవున్న అతిపెద్ద బలహీనత.

కావాల్సిన సామర్థ్యం నీకు లేదనే ఆలోచన వస్తే,
నీకు లభించేది అపజయమే.

నిన్ను నీవు నమ్ము - నీశక్తి సామర్థ్యాలపై
నీకున్న విశ్వాసం నీకు విజయం సాధించిపెట్టగలదు.

రోజంతా మీరు చేయాల్సిన పనులకు సమయమిచ్చినట్లే
ధ్యానానికి కూడా కొంత సమయమివ్వండి,
మనశ్శాంతి లభిస్తుంది.

నీవు నేర్పుతో ఓర్పుమీర పనిచేస్తే తప్పకుండా
ఆపని నెరవేరగలదు.

మనిషికి మనిషికి కొంచెం తేడా వుంటుంది.
ఆ కొంచెంలోనే ఎంతో వ్యత్యాసం వుంటుంది.

అవసరమైనచోట నీ శక్తియుక్తులను ప్రదర్శించు
ఎక్కడపడితే అక్కడ నీ తెలివితేటలు చూపించకు.

దైవ ప్రార్థనకు మహత్తరమైన శక్తి కలదు.

ప్రతి రోజు కొన్ని నిమిషాలు దైవ ప్రార్థనకు కేటాయించు
నిశ్శబ్దంగా కూర్చొని నీ ఇష్టదైవాన్ని తలచుకో
అదేనీకు ఆధ్యాత్మిక చింతన అలవర్చుతుంది.

సత్సంకల్పంతో చేయు ప్రార్థన సత్ఫలితముల నిచ్చును.
ప్రార్థన చేయునపుడు దురాలోచనలను దరిచేరనీకు.

నీవు ప్రార్థన చేయునపుడు, ప్రపంచంలోని ఒక
అనంతమైన శక్తితో సంబంధం పెట్టుకున్నట్లు భావించు.

భగవంతుణ్ణి నీకు కావలసింది అడుగు.
కాని యిచ్చింది తీసికో.

సర్వస్వము భగవంతుని చేతిలో వుందనే భావించు.
సమర్థవంతంగా పనిచేసే శక్తియిమ్మని కోరుకో.
ఫలితాన్ని ఆ సర్వేశ్వరునికే వదిలివేయి.

కష్టాల్లో కాదు సుఖాల్లో కూడా దైవాన్ని ప్రార్థించు.

సత్సంకల్పంతో, శ్రద్ధాభక్తులతో చేసిన ప్రార్థన
ఎల్లప్పుడూ మంచి ఫలితాలనిస్తుంది.

నీ ప్రార్థన నీ కళ్ళకు కట్టినట్లుగా, నీవు కోరుకున్నది
నీ కళ్ళముందే ఫలించినట్లుగా వూహించు.
నీకు తప్పకుండా జయం కలుగుతుంది.

భక్తి శ్రద్ధలతో సదా నీవు చేయు ధ్యానం
నీకు ఏకాగ్రత నిచ్చి మనశ్శాంతిని ప్రసాదిస్తుంది.

నీకు తెలిసిన భాషలోనే భగవంతునికి నీ మొరాలపించు
నీ భాష ఆ దైవానికి అర్థమవుతుంది.

భగవంతుడు నా వెంట వున్నాడు
నాకు సహాయం చేస్తున్నాడు
నాకు మార్గదర్శకత్వ మిస్తున్నాడు
అని విశ్వసించు - నీ ఆత్మబలం పెరుగుతుంది.

ప్రార్థన సమయంలో నీమనసు నిండా మంచి ఆలోచనలు నింపు. నీచుట్టు వున్న స్థితి గతులను మరచి శరణాగతిపొందు.

నీవు ఎవరినైనా ప్రేమిస్తే - భగ్నప్రేమకు గురికావచ్చు
దేవుణ్ణి ప్రేమిస్తే - గుండె జబ్బే రాక పోవచ్చు.